కథ

# ఆవిష్కరణ

డా. కొఠారి వాణీచలపతిరావు

తొలకరి వాన కురిసింది.

అప్పటికే అమ్మ నేలను తవ్వించి...మడులు చేయించి సిద్ధంగా ఉంచింది. కూరగాయల విత్తనాలు, పూలనారు తెప్పించి స్వయంగా తనే నాటింది. నాకు, తమ్ముడికి ఆ సీజన్ వచ్చిందంటే పెద్ద పండగ!

అమ్మ వెనకాలే తిరుగుతూ విత్తనాలు నాటే పనిని దగ్గర కూర్చుని చూడటం, ప్రతీరోజూ పొద్దున్నే నిద్రమంచం మీద నుంచి లేవగానే పెరట్లోకి పరుగెత్తి ఏయే విత్తనాలు ఎంత మొలకెత్తాయో ఆసక్తిగా వంగి చూడటం.. ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టడం..

ఆ రోజు-

భూమిని చీల్చుకుని బయటకు వస్తున్న చిక్కుడు మొక్కను చూస్తుంటే నాకు ఎంత ఆశ్చర్యం వేసిందో..! ఆ విత్తనంలోంచి అలా మొలక ఎలా బయటకి వస్తుంది.. ఎవరు మొలకెత్తిస్తున్నారు? అని ఆలోచిస్తుండగానే తమ్ముడు హేమంత్ అన్నాడు.

"అక్కా.. అక్కా.. ఈ బంతిమొక్కలు చూడు ఎంత బుజ్జిబుజ్జిగా ఉన్నాయో. మొన్న అమ్మ నారు పోసింది. ఇవ్వాళ అప్పుడే మొక్కలొచ్చాయి"

"చూస్తుండగానే ఇవి ఇంతెత్తున పెరిగిపోయి పూలు పూస్తాయి. బుట్టెడు పూలు.. కోసి అమ్మకిస్తే నాకు బంతి పూల జడ వేస్తుంది" అన్నాను నా బారెడు జడను గర్వంగా ముందుకు వేసుకుంటూ.


"చిక్కుడుకాయలు, వంకాయలు, టమాటాలు మాత్రం నేనే కోస్తాను. నువ్వు ముట్టుకోవద్దు!" అన్నాడు తమ్ముడు కండిషన్ పెడుతూ.

"పిల్లలూ! ఏం చేస్తున్నారు పెరట్లో. ముఖం కడుక్కుని పాలు తాగరా?" అని లోపలి నుంచి కేకేసింది అమ్మ.

ఇద్దరం ఇంట్లోకి ఉరికాం.

పాడిగేదెకు కుడితి పెడుతున్న పాలేరు రామయ్య "అమ్మగారూ మన నల్లావు ఈనుతోంది" అన్నాడు.

"అవునా!" అంటూ అమ్మ హడావుడిగా కొష్టం వైపువెళ్లింది. రామయ్య ఏం చెప్పాడో నాకు అర్థం కాలేదు గానీ అమ్మ అంత హడావుడిగా వెళుతోందంటే ఏదో విశేషమే ఉంటుందనిపించి అమ్మ వెనుక నేనూ.. నా వెనుక తమ్ముడు నడిచాం. ఆశ్చర్యంతో గుడ్లప్పగించుకుని అలాగే చూస్తుండిపోయాను నేను. పళ్లు తోముకునే పుల్ల చేతిలో పట్టుకుని తమ్ముడూ అలాగే నిల్చుండిపోయాడు.



ఆవు శరీరంలో నుంచి బయటికి పొడుచుకొచ్చినట్టు రెండు దూడకాళ్లు! రానురాను అవి ముందుకు వస్తున్నాయి.

"పాపం ఎంత బాధ పడుతోందో మా గోమాలక్ష్మి! మనిషికయినా జంతువుకయినా పురిటి నొప్పుల బాధ బాధే కదా!" అని అమ్మ తనలో తను అనుకున్నట్టుగా అని.. అప్పుడు వెనుక నిల్చుని ఉన్న మమ్మల్ని చూసి "పిల్లలూ మీరెందుకు వచ్చారు..వెళ్లండి!" అంది.

మేం వెళ్లలేదు. అలాగే నిల్చున్నాం! కట్టుకొయ్య చుట్టూ ఆవు అటూ.. ఇటూ తిరుగుతూ.. అమ్మ అన్నట్టుగానే బాధపడుతున్నట్టు కనిపించింది.

ఇంతలో ఆవు శరీరంలో నుంచి బుదుక్కున దూడ నేలమీద పడింది. పడీపడగానే లేచి నిలబడదానికి ప్రయత్నిస్తూ ఉంది. ఆవు మాత్రం దూడను నాకటమే పనిగా పెట్టుకుంది.

'కోడెదూడ' అన్నాడు అప్పుడే అక్కడికి వచ్చిన రామయ్య,

భూమిలో నుంచి మొక్క బయటకు వచ్చినట్టు.

ఆవులో నుంచి దూడ బయటకు వచ్చింది.

పెద్దమనిషిలో నుంచి చిన్న మనిషీ అలాగే బయటకు వస్తాడు కాబోలు!

అమ్మ కడుపులో నుంచి తమ్ముడు బయటకు రావటం నాకు గుర్తే!

నేనూ అలాగే వచ్చానట. అమ్మ చెప్పింది.

అమ్మ అదొక్కటే కాదు ఇంకా చాలా చెబుతుంది.

ఇంటిముందు కార్తీకదీపాలు పెడుతూ 'మనం కూడా ఈ దీపాల్లా వెలుగుతూ పవిత్రంగా నలుగురికీ వెలుగులు పంచేలా కాంతివంతంగా జీవించాలి' అంటుంది.

ఉగాది నాడు పచ్చడి ప్రసాదం చేతిలో పెడుతూ 'కళ్లకద్దుకుని తినండి! మన జీవిత సారమంతా ఈ పచ్చడిలో ఉంది. ఇందులో ఉన్న తీపి, పులుపు, చేదులాగానే మన జీవితంలోనూ కష్టాలు, సుఖాలు, మంచీ చెడూ ఉంటాయి. జీవితాన్ని కూడా ఆ భగవత్ ప్రసాదంలా భావించి పవిత్రంగా.. జాగ్రత్తగా జీవించాలి' అంటుంది. అరకదున్నే ఎద్దు ఏదో జబ్బు చేసి చొప్ప తినకుండా, కుడితి తాగకుండా బాధపడుతుంటే ఆ రోజంతా అమ్మ కూడా అన్నం తినదు.

'పాపం మూగజీవి ఎంత బాధపడుతుందో.. నోరు విప్పి తన బాధను కూడా చెప్పుకోలేదు' అంటుంది.

అమ్మ చాలా విషయాలు చెప్పటమే కాదు చాలా పనులు చేస్తుంది కూడా. సాయంత్రంవేళ ఇరుగుపొరుగు ఆడవాళ్లకు రామాయణ భారతాలు, పురాణాలు వినిపిస్తుంది. తన దగ్గర ఉన్న పుస్తకాలను చదవమని వాళ్లకూ, వీళ్లకూ ఇస్తుంది. ఊళ్లో ఎవరికి ఏ సలహా కావాలన్నా అమ్మ దగ్గరికే వస్తారు.

ఎవరికి వంట్లో బాగోలేదన్నా.. అమ్మ వెళ్లి ధైర్యం చెప్పి దగ్గర ఉండి ఎవరికి ఏం చేయాలో సలహా చెప్పి వస్తుంది.

తిథి వార నక్షత్రాలు చెప్పటం.. బెణుకు మంత్రం, తేలు మంత్రం పెట్టడం అమ్మకు నిత్యకృత్యాల లాంటివి. మా ఊరి ప్రజలకు అమ్మ అంటే దేవత.. పెద్ద దిక్కు! అంత అభిమానం ఆవిడ అంటే!

ఇక నాన్న.. ఆయనా అంతే 'ఊరందరికీ కావల్సిన మనిషి' అన్నట్టుగా ఉంటారు. ఊరి కరణం కావడంతో ఎప్పుడూ కరిణీకం పుస్తకాలు ముందేసుకుని కూర్చుంటారు. ఊరి జనాభా ఎంతో- ఎవరికి ఎన్ని ఎకరాల ఎన్ని కుంటల పొలం ఉందో.. ఎవరెంత శిస్తు కట్టాలో బట్టీయం ఆయనకు. కరిణీకం లెక్కలను చకచకా నోటితోనే లయబద్ధంగా ఆయన చేసే తీరు నాకూ, తమ్ముడికి ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.

ఆ రోజు- ఎర్రమట్టితో అలికిన ఇంట్లో నున్నం ముగ్గులేస్తూ అమ్మ 'మరుగేలరా ఓ రాఘవా' అన్న పాట పాడుతోంది. అమ్మ గొంతు ఎంత తియ్యగా ఉంటుందో! విన్నకొద్దీ ఇంకా వినబుద్ధి అవుతుంది. ఏ పని చేస్తున్నా అమ్మ కంఠం రాగాలు తీస్తూనే ఉంటుంది.

కరిణీకం లెక్కలు చేస్తూ నాన్న కూడా ఆ పాటను వింటూ ఉంటాడని ఆయన ఆలకించే తీరును బట్టి అర్థమవుతుంది.



పెళ్లిచూపుల్లో మీ అమ్మ కన్నా కూడా ఎక్కువగా నన్ను ఆకర్షించింది ఆమె పాటే. ఆ గొంతు వింటూ.. అన్నం నీళ్లు లేకపోయినా హాయిగా జీవితం జీవించేయవచ్చు అనిపించింది- అని ఓసారి నాన్న అనటం నేను విన్నాను.

సంగీతంలో అంతటి మహత్తర శక్తి ఉండటం నాకూ ఎంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుందో..!

అమ్మ రాత్రివేళల్లో నన్ను పక్కలో పడుకోబెట్టుకుని రామకీర్తనలు, భజగోవింద పాటలు నేర్పిస్తుంది. 'నాకూ నేర్పవా అమ్మా?' అంటూ తమ్ముడు వచ్చి అమ్మకు అటుపక్కన పడుకుని మాతో గొంతు కలిపి పాడుతూ ఉంటాడు.

అమ్మ చెయ్యి పట్టుకుని ఉదయం వేళ గుడికి వెళ్లడం, సాయంత్రాలు పేరంటాలకో, నోములూ, వ్రతాలకో వెళ్లటం.. దసరా నవరాత్రులూ బతుకమ్మలు పేర్చి.. చుట్టూ తిరుగుతూ పాటలు పాడటం, సంక్రాంతి పండగకు భోగిపండ్లు పోయించుకోవడం, బొమ్మలకొలువు తీర్చటం వీటన్నింటితో సందడిగా, సంతోషంగా, నిత్యం పర్వదినంలా ఆడుతూ, పాడుతూ, గెంతులేస్తూ గడిచిపోయింది నా బాల్యం.

'బాల్యం నుంచి కౌమారదశకు, అక్కడి నుంచి యవ్వనారంభదశకు నేను చూస్తూ చూస్తుండగానే చేరుకున్నాను.

'ఆడపిల్లలు ఎంత తొందరగా ఎదిగిపోతారు' అని నన్ను చూసి అందరూ అంటూంటే నాకు మా పెరట్లోని బంతి చెట్లు గుర్తుకొచ్చేవి వెంటనే!

'అమ్మాయి.. పెళ్లీడుకు వచ్చేసింది' అని అందరూ అనటం.. నాన్న, పెళ్లికుమారుల అన్వేషణకు బయలుదేరటం.. పట్టణంలో ఇంజనీరింగ్ చదువు చదివి పెద్ద ఉద్యోగం చేస్తున్న రాహుల్‌తో నా వివాహం నిశ్చయమవ్వటం అన్నీ కన్నుమూసి తెరిచేలోగా జరిగిపోయాయి. అంతా వసంత అదృష్టవంతు

## ఫర్జానా డేటింగ్

బాలీవుడ్‌లో డాన్సర్‌గా వుంటూ చోటామోటా కొరియోగ్రాఫర్‌గా కూడా మారి, ఆనక టాలీవుడ్‌కి వచ్చి హీరోయిన్‌గా సెటిలైంది అందాల పార్సీ భామ ఫర్జానా. అందాలు ఆరేయడంలో ఏమాత్రం మొహమాటాలు లేని ఈ ముద్దుగుమ్మని 'మీరు ఎవరితోనైనా డేటింగ్‌లాంటిది చేసారా?' అంటే ఏమాత్రం కోపం తెచ్చుకోకుండా- 'అబ్బే! అలాంటివేమీ చేయలేదండి. అస్సలు నాకు డేటింగ్ గట్రాలంటేనే నచ్చదు' అని తేల్చి చెప్పేసింది.

రాలన్నారు. అమ్మా, నాన్నల ఆనందానికి అవధులు లేవు. నా పెళ్లి పనులకు ఊరుఊరంతా తరలి వచ్చారు. 'భూదేవి అంత అరుగు... ఆకాశమంత పందిరి అంటారే.' అంత వైభవంగా నా పెళ్లి జరిగింది.

* * *

బర్డ్స్‌నెస్ట్ అపార్ట్‌మెంట్‌లోని ఐదో ఫ్లోర్‌లో ఉన్న **506** ఫ్లాట్‌లోకి రాహుల్ వెంట కాపురానికి దిగిన రోజు నిజంగా పిచ్చుకగూడులా ఉన్న ఆ ఫ్లాట్‌లో ఊపిరాడనట్టు ఉక్కిరిబిక్కిరి అయింది నాకు. మా ఊరు.. మా ఇల్లు గుర్తుకు వచ్చాయి. పెద్ద పెద్ద గదులు.. విశాలమైన ఆవరణ.. ఇంటి చుట్టూ పూలమొక్కలు, చెట్లు.. ఆప్యాయంగా పలకరించే జనం.. వీటన్నింటినీ అకస్మాత్తుగా కోల్పోయిన భావం కలిగి దిగులుగా అనిపించింది.

నిలువెత్తు పెద్దరికం అయిన నాన్న.. ఉట్టిపడే సంప్రదాయం అయిన అమ్మ.. 'అక్కా' అంటూ అస్తమానం తన వెంటవెంటే తిరిగే తమ్ముడు హేమంత్.. అందరూ ఉన్నట్టుండి దూరమైన ఆలోచన నన్ను అస్థిమితానికి గురిచేసింది.

'పెళ్లి అవుతూనే ఆడపిల్ల జీవితంలో ఎంత మార్పు వస్తుంది! ఇల్లు, వాకిలి, కంచం, మంచం, కలిసి జీవించే మనుషులు అన్నీ.. అందరూ మారిపోతారు. కొత్త పరిసరాలు.. కొత్త జీవితం!' అనుకున్నాను నేను ఆశ్చర్యంగా.

మనుషులే కాదు వాళ్ల మనసులు.. ఆలోచనలు.. అలవాట్లు అన్నీ కొత్తగానే ఉంటాయని.. అందుకనే పెళ్లయిన కొత్తలో అంతా అయోమయంగా, భయంగా ఉంటుందని ఆ రాత్రి భర్త రాహుల్ మాట్లాడిన మాటలను బట్టి నాకు అర్థమయింది.

"వసంతా! పెళ్లిచూపులనాడు నీ అందం నాకు నచ్చింది గానీ నువ్వు పుట్టి పెరిగిన వాతావరణం.. నీ అమాయకత్వం.. నీ పల్లెటూరి గెటప్ ఇవన్నీ నాకు నచ్చలేదు. ఎందుకంటే నాకు చాలా ఫాస్ట్‌గా, మోడ్రన్‌గా ఉండే అమ్మాయిలంటే ఇష్టం! అదే మాట మా పేరెంట్స్‌తో అంటే 'సిటీకి వచ్చాక తనే మారుతుందిలే' అంటూ నన్ను కన్విన్స్ చేశారు" అన్నాడు.

నాకు ఆ మాటలు రుచించలేదు.

అందుకే మౌనంగా ఉండిపోయాను.

రాహుల్ జీవనశైలిని దగ్గరి నుంచి గమనిస్తుంటే చేదుమాత్రను మింగుతున్నట్లుగా ఉంటోంది నాకు.



బాగా ఎండెక్కి తొమ్మిదయ్యే వరకూ నిద్రమంచం మీద నుంచి దిగడు. లేస్తూనే 'వసంతా! బెడ్ కాఫీ!' అని అరుస్తాడు.

'బ్రష్ చేసుకోకుండా పాచినోటితో కాఫీ ఏంటి?' అని వచ్చిన మొదటి రోజు అంటే-

'నాకు అంతే అలవాటు... నా అలవాట్లలో మార్పు తీసుకురావాలని చూడకు. చెప్పింది చెయ్యి. అంతే' అన్నాడు. దాంతో ఇష్టంలేని పని కష్టంగా చెయ్యవలసి వచ్చేది. సూర్యోదయం చూడని రోజు అంటూ ఉండదు నాకు.

పెళ్లికాక ముందు తూర్పు దిక్కున ఉన్న గుమ్మం దాటి ఆవరణలో నిల్చుని ఆ అందమైన సూర్యోదయ దృశ్యాన్ని పరవశించి చూసేదాన్ని. ఇప్పుడు బాల్కనీలోకి వచ్చి.. తలెత్తి ఆకాశం వంక దృష్టి సారిస్తూ ఆ దృశ్యాన్ని ఆస్వాదిస్తున్నాను. అంత బాగా కనపడకపోయినా మొత్తానికి ఆదిత్యుని దర్శనమవుతుంది. కర్మసాక్షికి కరాలు జోడించి నమస్కారం చెయ్యగలుగుతున్నాను. ఈ మెట్రోపాలిటన్ సిటీలోని కొన్ని ఫ్లాట్స్‌లో బాల్కనీలు కూడా ఉండవట. అసూర్యంపశ్యలుగా అందరూ గాలీ, వెలుతురు రాని ఆ గోడల మధ్యనే కాలం గడపాలట.

నాకు బాల్కనీలో నిలుచుంటే సూర్యోదయం ఒక్కటే కాదు బారులుతీరి ఎటో వెళుతున్నట్లు ఉన్న ఏనుగుల గుంపు లాంటి కొండలు కూడా కనిపిస్తాయి. రాత్రులు చంద్రుడు, నక్షత్రాలు కనిపిస్తాయి ఆకాశంలో.

వర్షఋతువులో వర్షం కనిపిస్తుంది. అప్పుడయితే తమ్ముడూ, నేనూ కలిసి వర్షంలో తడుస్తూ గంతులేస్తూ పడవలు వదులుతూ ఆడుకునేవాళ్లం. ఇప్పుడు అలా తడవలేను గనుక చెయ్యి ముందుకు చాపి వర్షపు చినుకులు రాలిన అరచేతిని బుగ్గలకు, నుదుటికి రాసుకుని ఆనందిస్తాను.

ఎండాకాలంలో అమ్మ, నాన్న, తమ్ముడు, నేను వరసగా వేప చెట్టు కింద మంచాలు వేసుకుని చల్లటిగాలిని అనుభవిస్తూ పడుకునేవాళ్లం. ఆకాశంలో చుక్క

## నవనీత్ విశ్వాసం

తెలుగులో ఎంత కృషి చేసినా స్టార్ రేస్‌లో వెనకబడిపోయిన రొమాంటిక్ పోజుల ముద్దుగుమ్మ నవనీత్ కౌర్ కోలీవుడ్‌పైకి దృష్టి సారించింది. తన దగ్గరకు వస్తున్న తమిళ సినిమా ఆఫర్లని కాదనకుండా ఒప్పుకుంటూ నటిస్తోందిట. అందచందాలు ఆరేయడంలో పెద్దగా మొహమాటాలు లేవు కాబట్టి గ్లామరస్ స్టార్‌గానైనా కోలీవుడ్‌ని ఆకట్టుకునే ప్రయత్నాలు తీవ్రంగా చేస్తోందిట. తమిళంలో తన కెరీర్ బాగానే ముందుకెళుతుందనే విశ్వాసం నవనీత్‌కి ప్రగాఢంగా వుందిట. తమిళనాట నవనీత్ విజయపతాకం ఏ రేంజ్‌లో ఎగరేస్తుందో!

లను లెక్క పెట్టడానికి తమ్ముడూ, నేనూ పోటీ పడే వాళ్లం. మెల్లిగా కదులుతూ ఎటో వెళుతున్నట్లున్న చందమామ... మబ్బులచాటు నుంచి మధ్యమధ్య దోబూచులాడుతుంటే కళ్లు విప్పార్చుకుని చూసే వాళ్లం. వెన్నెట్లో.. ఆ చల్లని గాలిలో ఎంత హాయిగా ఉండేదని! ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ ఆ ఏ.సీ రూముల్లో ఆ కృత్రిమ చల్లదనాన్ని భరించటం కష్టంగా ఉంది నాకు.

వసంత ఋతువులో చిగుళ్లు వేసే చెట్లు మాటల్లో చెప్పలేని అనుభూతిని కలిగిస్తాయి.

కానీ ఇక్కడ.. ఇంతెత్తున ఒకదానిమీద ఒకటి పేర్చినట్లున్న బహుళ అంతస్థుల బిల్డింగులు తప్ప.. చెట్లు కనిపించవు. ఎగిరే పక్షులు కనిపించవు.

ఎక్కడో ఒకటీ రెండూ కనిపిస్తే అదే అపురూపం నాకు.

అటుపక్కన ఇంకా ఎవరూ కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టకపోవడం వల్లనే ఆ కొండలు.. ఆకాశం అయినా కనబడుతున్నాయి. అది కూడా ఎవరయినా మూసేస్తే ఇక జీవసమాధే!

బద్ధకంగా వళ్లు విరుచుకుంటూ నిద్రలేచే రాహుల్ సిగరెట్ వెలిగిస్తూ.. "అంతసేపు అలా బాల్కనీలో నిల్చుని చూడటానికి ఏముంది అక్కడ?" అంటాడు.

"హాయిగా నిద్రపోక..ఏదో మునిగిపోతున్నట్లు అంత పొద్దునే లేస్తావు ఎందుకు?" అంటాడు.

'ఎవరి ఆనందం వారిది' అనుకుంటాను నేను మనసులోనే.

రాహుల్‌కి ఇరవై నాలుగ్గంటలూ చేతిలో సెల్‌ఫోన్ ఉండాలి. గంటలు గంటలు ఎవరితోనో మాట్లాడుతూ ఉంటాడు. కారు డ్రైవ్ చేస్తున్నా, ఇంట్లో డిన్నర్ చేస్తున్నా, మరేదయినా వర్క్ చేస్తున్నా అస్తమానం అది చెవి దగ్గర ఉండాల్సిందే.

దాంతో నాకు మా ఆయనతో మాట్లాడే అవకాశమే రాదు. అతనితో మనసు విప్పి మాట్లాడటానికి గానీ.. మనసు తెలుసుకోవటానికి గానీ.. మనసిచ్చి పుచ్చుకోవటానికి గానీ వీలే దొరకదు.

అందుకే.. చాలామటుకు మా ఇద్దరి మధ్య మౌనమే రాజ్యమేలుతూ ఉంటుంది.


ఓ రోజు - రాహుల్ బాత్‌రూమ్‌లో ఉండగా సెల్ ఫోన్ మోగింది. నేనే ఎత్తి 'హలో!' అన్నాను.

"మేడమ్, రాహుల్ లేదా?" అని అడిగాడు అవతల వ్యక్తి.

అతని కంఠంలో ఏదో కంగారు, ఆతృత, తొందర కనిపించాయి.

"స్నానం చేస్తున్నారు" అన్నాను.

"మేడమ్! నేను రాహుల్ ఫ్రెండ్ శ్యామ్‌ని. మా డాడీకి సడన్‌గా హార్ట్ ఎటాక్



వచ్చింది. అర్జెంటుగా హాస్పిటల్‌కి తీసుకెళ్లాలి. రాహుల్‌ని కొంచెం కారు తీసుకురమ్మని చెబుతారా! ప్లీజ్!" అన్నాడు శ్యామ్. ఆ మాటలతో నేను కూడా కంగారు పడిపోయాను.

"మీరు కంగారు పడకండి. ఆయన ఇప్పుడే వస్తారు" అని చెప్పి సెల్ ఆఫ్ చేసి బాత్‌రూమ్ తలుపు కొట్టి మరీ ఆ విషయం మా ఆయనతో చెప్పాను.

ఐదు నిముషాలకు టవల్‌తో బయటికి వచ్చిన రాహుల్ నా వంక చిరాకుగా చూస్తూ "ఎందుకంత కంగారు నీకు.. వాడి కన్నా నువ్వు ఎక్కువ భయపడుతున్నావ్? అయినా వాడు నాకు అంత క్లోజ్ ఫ్రెండ్ ఏమీ కాదులే" అంటూ లుంగీ కట్టుకుంటుంటే చూసి "అదేంటి వెళ్లరా? ప్యాంట్, షర్టు వేసుకోరేంటి?" అన్నాను.

"నేను వెళ్లను. వాడి తిప్పలేవో వాడే పడతాడు. అలాంటి సెంటిమెంట్స్ పెట్టుకుంటే ఇక సుఖంగా బ్రతికినట్లే మనం!" అంటూ "టిఫిన్ పెట్టు" అంటూ డైనింగ్ టేబుల్ ముందు వచ్చి కూర్చున్నాడు రాహుల్.

ఆశ్చర్యపోయాను నేను! కొంచెమయినా మానవత్వం లేని ఆయన ప్రవర్తన చిరాకును, కోపాన్ని తెప్పించాయి.

'అవతల శ్యామ్ తండ్రికి ఎలా ఉందో?' అన్న ఆలోచన నన్ను ఒక్క క్షణం కూడా స్థిమితంగా ఉండనీయలేదు.

"వాళ్ల ఇల్లు దూరమా?" అన్నాను ఆరాటం చంపుకోలేక.

"లేదు.. దగ్గరే!" అన్నాడు నిర్లక్ష్యంగా.

"ఫోన్ చేసి ఎలా ఉందో.. హాస్పిటల్‌కు తీసుకెళ్లారో లేదో అదయినా తెలుసుకోరా?"

"అవసరం లేదు. కారుకేదయినా ట్రబుల్ వచ్చిందేమో అందుకే వచ్చివుండడు అనుకుంటాడులే! ఇప్పుడు ఫోన్ చేస్తే వెళ్లాల్సి వస్తుంది. 'ఎన్నిసార్లు ఫోన్ చేసినా కలవలేదని' తర్వాత చెబుతానులే! అయినా మరీ అంత సెన్సిటివ్‌నెస్ పనికిరాదు నీకు! సిటీలో ఇలాంటి సెంటిమెంట్స్, ఫార్మాలిటీస్ పెట్టుకుంటే బతకలేం. ఎవడి ఏర్పాట్లు వాడు చేసుకోవాలి. ఎవడి బతుకు వాడు బతకాలి, ఇక్కడ పాలసీ ఇదే!" అన్నాడు రాహుల్.

నాకు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. గుండె వేగంగా

## గిట్టుబాటు కాలేదు

**టూ**పీస్ బికినీలో హాట్ హాట్‌గా పోజులిస్తే తెగ చాన్సులు వచ్చేస్తాయని చాలామంది భావిస్తున్నారు. ఇలాగే ప్రియమణి కూడా 'ద్రోణ' సినిమాలో అలా నటించేసి కొన్ని రోజులు అందర్నీ ఆకట్టుకుంది కానీ దీనివల్ల కెరీర్‌కి ఎలాంటి 'బెనిఫిట్లూ' కలగడం లేదని ఇప్పుడు వాపోతోందిట. అసలు అలా కనిపించినందుకు అమాంతం కుప్పలు తెప్పలుగా సినిమా చాన్సులు వచ్చిపడాలి. కానీ అదేం విచిత్రమో గానీ పెద్దగా కదలిక లేదు ఆఫర్ల విషయంలో. దీంతో డీలాపడిపోయిందిట ప్రియమణి.

కొట్టుకుంది. ఆపదలో అత్యవసర పరిస్థితిలో ఉన్న సాటి మనిషికి ఏ సహాయమూ చేయటానికి భర్తను సంసిద్ధం చేయలేని నా నిస్సహాయతకు నన్ను నేనే నిందించుకున్నాను. ఆ రోజే నా భర్త రాహుల్ స్వభావం ఏమిటో పూర్తిగా తెలిసింది నాకు.

ఆ రోజు నుంచీ ఓ నిర్లిప్తత నా మనసునంతా ఆవహించి తిష్టవేసుకుని కూర్చుండిపోయింది.

"ఎందుకలా ఉంటున్నావ్? ఏమయింది నీకు? ఎప్పుడూ అలా ముఖం మాడ్చుకుని ఉంటావు ఎందుకు? నీలో నువ్వే ఏదో ఆలోచిస్తూ ఎందుకలా లైఫ్‌ను వేస్ట్ చేసుకుంటావ్? నీకు లైఫ్ ఎంజాయ్ చేయడం రాదు.. నిన్ను చేసుకుని నేను లైఫ్‌లో చాలా ఎంజాయ్‌మెంట్ పోగొట్టుకున్నాను"

ఇవి... నేను కనిపించినప్పుడల్లా రాహుల్ చేసే కామెంట్స్. అయినా నేను మాత్రం 'నో కామెంట్' అన్నట్లుగా మౌనంగా ఉండిపోతున్నాను. ఒకసారి విరిగిన మనసు అతుక్కోవటం కష్టం. భర్త మనసును భార్య గెలవాలంటే కావల్సింది- అందం.. హాండ్సమ్ పర్సనాలిటీ.. కారు..బంగళా.. ఎగ్జిక్యూటివ్ పోస్ట్.. ఇవి కాదు. ఇవేవీ లేకపోయినా అతని మంచితనం మానవత్వం ఆమె మనసును గెలిపిస్తాయి అన్నది అనుభవపూర్వకంగా అర్థమయింది నాకు. ఈ విషయం తెలియని రాహుల్ ఏమీ తెలియనట్టే ఏమీ జరగనట్టే ఉంటున్నాడు.

* * *

ఈమధ్యన- నావాళ్లు, నేను పుట్టి పెరిగిన ఊరు పదే పదే కళ్లముందు మెదులుతున్నాయి.

ఆ మధ్య అత్తగారు-మామగారు మా కొత్తకాపురం చూద్దామని వచ్చి నాలుగు రోజులు ఉండి వెళ్లినప్పటి నుంచీ ఈ వ్యత్యాసం మరింత స్పష్టంగా కనిపిస్తోంది నాకు.

మా అత్తగారు భానుమతికి అరవయ్యేళ్లు దగ్గరపడుతున్నా పెద్దరికంగా కాక పడుచుదానిలా కనబడాలనే ఎక్కువ తాపత్రయపడుతుంది. జుట్టుకు రంగు, నైలెక్స్ చీరలు, ఫేస్‌ప్యాకులు, రకరకాల హెయిర్ స్టయిల్స్‌తో తాపత్రయపడుతుంది. దానికితోడు నేను పల్లెటూరి నుంచి వచ్చిదానినన్న చిన్న చూపును కూడా వ్యక్తం చేస్తూ ఉంటుంది. చీరలు, నగల పిచ్చి. మా మామగారికి డబ్బే జీవితం.. డబ్బే లోకం!

ఆయన ఏం మాట్లాడినా ఏ పని చేసినా అది డబ్బుకు సంబంధించిందే అయి ఉంటుంది. ప్రతీదాన్నీ కాలిక్యులేట్ చేస్తారు. లాభనష్టాల బేరీజులు వేస్తారు. అత్తగారు విలాసాలకు, షోకులకు డబ్బులు ఎక్కువగా ఖర్చు పెడుతుందని ఆయనకు కోపం. ఆ విషయంలో ఇద్దరూ ఎప్పుడూ పోట్లాడుకుంటూ ఉంటారు. నేను పుట్టింటి నుంచి ఆశించినంతగా కట్నకానుకలు తేలేదని.. కొత్తకాపురానికి కావల్సిన ఫర్నిచర్, సామాన్లు మా నాన్న వచ్చి కొనిపెట్టలేదని సందు దొరికినప్పుడల్లా ఆయన ఇన్‌డైరెక్ట్‌గా నన్ను సాధిస్తూనే ఉంటారు.

ఆ వాతావరణంలో దినదినం.. బోనులో పడ్డ ఎలుకలా విలవిలలాడిపోతోంది అస్థిమితంతో నా మనసు.

రెక్కలు కట్టుకుని స్వేచ్ఛగా ఎగురుతూ మా ఊరిలో వెళ్లి వాలాలని ఆత్రపడుతోంది.

మారుతున్న కాలం- జీవన ప్రమాణాలను ఎంతగా దిగజారుస్తుందో తలుచుకుంటే ఆందోళన కలిగింది నాకు.

చెట్టును, చేమను.. పక్షిని.. పశువుని.. కొండను, లోయను.. భూమిని, ఆకాశాన్ని చూసి ఆనందించలేని.. కొంతైనా భావుకతను మనసంతా నింపుకోలేని జీవితం అదీ ఒక జీవితమేనా?

బంధాలు-అనుబంధాలు, సహజీవనంలోని పరస్పర సహాయ సహకారాలు, కష్టంలో కాస్తంత ఊరట, ఓదార్పు.. ఇవి లేని జీవితం.. అది జీవితం ఎలా అవుతుంది? కేవలం బ్రతికుండటం తప్ప!

'బ్రతకటం కోసం తినటం-తినటం కోసం బ్రతకటం.. ఇదేనా జీవిత పరమార్థం?' అని ఆలోచిస్తుంటే మనసంతా ఏదో వెలితితో ఎలాగో అయింది నాకు.

'జీవితాన్ని అందమైన కావ్యంలా ఆవిష్కరించుకోవటం అందరికీ చేతకాదేమో!' అనుకున్నాను సాలోచనగా.


## క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN

**ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ**

HOTEL SOUTHERN™ style. comfort. enjoy.

ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతి తెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.

**Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport**

***For online booking, log on to www.hotelsouthern.com***

Tel.: 011-4145 0200, 4353 2824

## క్రొత్త ఢిల్లీలో విజయవాడ రెస్టారెంట్

Hotel Southern Buildings

ఇడ్లి, MLA పెసరట్టు, వడ, దోశ ( కొబ్బరి & అల్లం పచ్చళ్ళు, కారంపొడి, నెయ్యి, సాంబారులతో )

విజయవాడలోని బాబాయి హోటల్, శీను రెస్టారెంట్‌లలో లభించే ఫలహారములు, **Lunch & Dinner** - ఆవకాయ, గోంగూర, టొమోట పచ్చళ్ళు, బందరు లడ్డు, చక్కెరపొంగలిలతో రుచికరమైన తెలుగు భోజనం, ఢిల్లీలోని మా రెస్టారెంటులో లభించును.

## ఉత్తర భారతావని విహార యాత్రలు / పుణ్యక్షేత్రాల దర్శనం



| TOURS | Duration | Frequency | Fare: Rs. |
|---|---|---|---|
| Jaipur-Agra-Taj Mahal-Mathura *by* **Volvo** | 2 Days | Mon./Wed./Fri. | 2,300/- |
| Shimla-Kullu-Manali *by* **Volvo** | 7 Days | Mon./Thu./Sat. | 9,000/-* |
| Srinagar-Pahalgam-Gulmarg-Jammu | 8 Days | Fri. | 8,900/- |
| Manali-Vaishnodevi-Amritsar | 9 Days | Mon./Wed./Fri. | 10,400/-* |
| Allahabad-Varanasi-Bodh Gaya-Agra | 8 Days | 1st & 3rd Sat. | 8,900/-* |
| Badrinath-Kedarnath | 7 Days | Mon./Wed./Fri. | 8,000/-* |
| Yamunotri-Gangotri-Badrinath-Kedarnath | 11 Days | Sun./Wed./Fri. | 12,000/-* |

*Fares are per person on twin sharing basis.* * *with Veg. Food* Service Tax: 2.58%

**Indica, Innova, Tempo Traveller ■ 25 / 35 / 45 Seater Coaches on Hire**

*For more information & Reservations please contact*

SOUTHERN TRAVELS™ *happy holidaying...*

**SOUTHERN TRAVELS PVT. LTD.**
(Recognised by Ministry of Tourism, Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi-05.
Tel.: 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax: 011-2875 7308, 4250 2090
e-mail: info@southerntravels.in



**Winners of National Tourism Award as "The Best Domestic Tour Operator" 2 times in a row securing 1st position in India from the Ministry of Tourism, Govt. of India.**

**Book online through www.southerntravelsindia.com**
**Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets**

**● Bangalore : 080 - 2226 2633 ● Chennai : 044 - 2538 5253 ● Mumbai : 022 - 2501 0027**
**● Hyderabad : 040 - 2331 8866 ● Vijayawada : 0866 - 257 6624 ● Vizag : 0891 - 274 5565**